

# రేడియోలో పిడకల పాట

**— బి.యస్. రావు**

తాయారమ్మది పిడకల వ్యాపారం. పిడకలం తాయారమ్మన్నా తాయారమ్మ పిడకలన్నా ఆ చుట్టు ప్రక్కల తెలియని వాళ్ళెవరూ లేరు. తాయారమ్మకు ఆమె పిడకలకు అంత పబ్లిసిటీ రావటానికిగాని, అస్సలు తాయారమ్మ పిడకల వ్యాపారం చెయటానికిగాని బ్యాక్‌గ్రౌండ్‌లో చిన్న సైజు కధో-టుంది. కథంటే అదేదో న్యూవేవ్ స్టోరీ అనుకోనవసరంలేదు, పాత చింతకాయ పచ్చడి....

ఆడపిల్లల తండ్రి ఆమె ంద్రి అల్లుణ్ణి కొనలేని ిస్థితికి జాలిపడి. మూ పెళ్ళి ాడైన యాభయ్యే యానాది ావు తాయారమ్మ అంద ందాలకు ుగ్ధుడై, 'కట్నానికి గుడ్ బై' ంటూ, కానీ కట్నం లేకుండా ు అమ్మాయిని పెళ్ళి ుకుంటా వని ఆదర్శంగా ముం ుకువచ్చి, ఆనందంగా పెళ్ళిచేసు ుకున్నాడు

ఎంత కట్నం ఇచ్చుకోలేని పేదవాడైనా ఆడపిల్లని అత్తారింటికి ఒట్టి చేతులతో పంపటం ఇష్టంలేని తాయారమ్మ తండ్రి, కూతురితో చిన్న ఆవుదూడని కానుకగా పంపాడు.

పెళ్ళయి నాలుగేళ్ళయినా తాయారమ్మ కడుపున కాయ కాయ లేదుకాని తనతోపాటు కాపురానికొచ్చిన ఆవు పెయ్య కడుపు పండి పండంటి దూడ పుట్టింది. ఆ తర్వాత రిటైర్మెంటు వయస్సు దగ్గరవటంతో కాబోలు యానాది రావు ఈ లోకం నుండే రిటైర్ అవటం, తాయారమ్మకు 'విధవ' అనే ప్రమోషన్ రావటం, వెంట వెంటనే జరిగిపోయాయి.

యానాదిరావు పోతూ పోతూ భార్య యోగక్షేమాలు కనుక్కోమని కాబోలు అప్పుల వాళ్ళని తోడుగా ఇచ్చి వెళ్ళాడు, రోజూ వచ్చి పరామర్శించే అప్పుల వాళ్ళ 'ప్రేమ'కి తట్టుకోలేక పొలం వగైరా అమ్మేసి అప్పులు తీర్చేసి, గాలి పీల్చుకుంది తాయారమ్మ.

ఇక ఇప్పుడు తన కాళ్ళపై తను నిలబడవలసిన పరిస్థితి ఏర్పడింది. అట్టి పరిస్థితిలో పుట్టింటి వాళ్ళిచ్చిన ఆవు పెయ్యే దిక్కయింది. దాన్ని పొలంలోకి తోలుకెళ్ళి మేపుకుంటూ, పాలను అమ్ముకుంటూ, పేడను ప్రోగుచేసి పిడకలు చేసి అమ్ముకుంటూ జీవనం గడప సాగింది.

అదిగో అలా తయారయ్యింది, తాయారమ్మ పిడకల వ్యాపారం.

ఏదో దేవుడు చల్లగా చూసి, ఆవు నాలుగు ఈతలు ఈని దూడల్ని కనటం, ఆ దూడలు పెద్దవై దూడల్ని కనటం. అటు పాల వ్యాపారం, ఇటు పిడకల వ్యాపారంతో తాయారమ్మ కాల ప్రవాహంలో ఆర్థికంగా పు జుకుంది. అయినా తన పిడకల వ్యాపారం మానలేదు. పిల్లలకు డబ్బిచ్చి పేడ ప్రోగు చేయించి పిడకలు చేయించి పెద్ద ఎతున అమ్మటం మొదలు పెట్టింది

పొయ్యి మీదికి ఎన్ని తిప్పలు పడి సంపాయించినా, పొయ్యి క్రిందికి, స్వయంగా వంట చెరుకు సమకూరుకో లేనివారికి, ఆకాశా



న్నంటే ధరల్లో కట్టెలు కిరోసిన్, గ్యాస్ వగైరా కొనుక్కోలేని ఓ తరగతి ప్రజలకు అతి చౌకగా దొరికే తయారమ్మ పిడకలు వర ప్రసాదంగా తయారయ్యాయి అందుకే తాయారమ్మ పిడకల వ్యాపారం చీకూ చింతా లేకుండా సాగిపోతుంది.

అట్టి సమయంలో—

ప్రక్కింటి సుబ్బలక్ష్మి అల్లుడు పట్నంనుండి వస్తూ ట్రాన్సిస్టర్ రేడియో ఒకటి తెచ్చాడు. పగలనక రేయనక అది పాడేపాటలు, చెప్పే కబుర్లూ విన్న తర్వాత, ఏ తోడూలేని తనకు కనీసం ఓ రేడియో అన్నా తోడుంటే బావుండు ననుకుంది. అనుకోవటమే తడవుగా, సుబ్బలక్ష్మి అల్లుడి చేతికి డబ్బిచ్చి ఓ ట్రాన్సిస్టర్ తెప్పించుకుంది.

దానివల్ల తాయారమ్మకి కావలసినంత కాలక్షేపమయ్యింది ముఖ్యంగా అది పాడే సినిమా పాటలు మధ్య మధ్యలో అది చెప్పే వ్యాపార ప్రకటనలు తాయారమ్మని బాగా ఆకర్షించాయి. అంతే కాదు ఓ శుభ ముహూర్తాన తాయారమ్మ మెదడులో ఓ మెరుపు లాంటి ఆలోచన ఒకటి వచ్చింది. అదేమిటంటే, రేడియోలో ఇన్ని రకాల ప్రకటనలు వస్తున్నాయికదా! మరి నా పిడకల వ్యాపారం కూడా వ్యాపారమే కదా! దాన్ని కూడా రేడియోలో ఎందుకు చెప్పించకూడదూ?' అని, దానికితోడు, "మా వివిధ భారతి వాణిజ్య ప్రసారవిభాగంలో ప్రకటన లివ్వండి. అది మీ వ్యాపారాభివృద్ధికి ఎంతో తోడ్పడుతుంది" అని రోజూ చెప్పే అమ్మాయి గొంతు తాయారమ్మకు ఎంతో నచ్చింది. తన వ్యాపారం అభివృద్ధి కావాలనే దానికంటే తన పేరు రేడియోలో వినాలన్న ఉబలాటమే తాయారమ్మలోఎక్కువగా ఉంది

ఈ విషయమై ఆ ఊరి పంతులుతో సంప్రదించింది తాయారమ్మ "అదేమంత పెద్ద పని కాదు. నేను రేపు హైదరాబాదు వెళ్తున్నాను రేడియో వాళ్ళతో మాట్లాడి వివరాలు కనుక్కొస్తాను" అన్నాడాయన.

ఆ ప్రకారమే పంతులుగారు, హైదరాబాదు వెళ్ళి "వాణిజ్య విభాగం" వాళ్ళతో మాట్లాడి తగిన డబ్బు చెల్లించటం, వాళ్ళు ఫలానా తారీకు నుండి ఫలానా టైముకో మీ వ్యాపార ప్రకటన ప్రసారం చేస్తాం అని చెప్పటం వెంట వెంట జరిగిపోయాయి

తన వ్యాపార ప్రకటన ముఖ్యంగా తన పేరు రేడియోలో వినబడబోతున్న తొలి రోజున తాయారమ్మకు అస్సలు అన్నం నీళ్ళు సహించలేదు. ఉదయం నుండి టైమెప్పుడౌతుందా అని రేడియో ముందు పెట్టుకు కూర్చుంది.

క్షణమొక యుగంగా గడిచి, ఎలాగైతే ఆ ప్రకటన వచ్చే టైమైంది. ముందు ట్రింగ్... ట్రింగ్....మని శబ్దం, తర్వాత ఏదో సినిమాపాట స్టైలులో రెండు గొంతులు (ఆడ, మగ) తాయారమ్మ పిడకల గురించి రెండు వాక్యాలు పాటపాడాయి. ఆ తరువాత ఓ కొంచెం గొంతు, "మా ఆహార పదార్థాలు రుచిగా ఉండాలంటే వంట చెరుకుగా, స్వచ్ఛమైన, అతి చౌకైన, తాయారమ్మ పిడకలే వాడండి. తయారు చేయువారు, మెస్సర్స్ తాయారమ్మ అండ్ కంపెనీ... అంటూ తాయారమ్మ అడ్రసు చెప్పాడు

అది వింటూనే తాయారమ్మ వళ్ళు పులకరించిపోయింది. చంద్ర మండలంపై తొలి సారి అడుగు పెట్టిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ హృదయానికి ఇప్పుడు తాయారమ్మ హృదయానికి అట్టే తేడా లేదు. ఆమె హృదయం విజయోత్సాహంతో చిందులు వేసింది.




దీనితో తాయారమ్మ స్టేటస్ మరీ పెరిగిపోయింది. చుట్టుపక్కల, తాయారమ్మంటే తమాషాకాదనుకున్నారంతా.

అలా కొన్ని రోజులు ఆనందంగా గడిచిపోయాయి.

ఓ రోజు రేడియో ముందేసుక్కూర్చున్న తాయారమ్మకు పోస్టుమేన్ తన ఇంటికి రావటం కనబడింది. పెళ్ళయి కాపురాని కొచ్చిన దగ్గర నుండి తన ఇంటికెప్పుడూ పోస్టుమేన్ వచ్చి ఎరుగదు. తనకు ఉత్తరం రాసే బంధువులే లేరు. మరి ఉత్తరం ఎక్కడనుండి వచ్చిఉంటుందబ్బా? ....అని ఆలోచిస్తున్నంతలో, పోస్టుమేన్‌వచ్చి తాయారమ్మచేత వేలిముద్ర వేయించుకుని, రిజిస్టరు లెటరొకటిచ్చి వెళ్లాడు. అది తీసుకొని పంతులు దగ్గరికి పరుగెత్తింది.

పంతులు దాన్ని చదివి కొయ్యబారిపోయాడు. అది ఇన్‌కంటాక్స్ వాళ్ళదగ్గర్నుంచొచ్చిన ఉత్తరం. తన వ్యాపారంతాలూకు అమ్మకం లెక్కలు, లైసెన్సు నెంబరు, వగైరాలను వారం రోజులలోగా తెలియజేయాలని, లేకపోతే తగిన చర్య తీసుకోబడుతుందనీ, దాని సారాంశం.

అది విన్న తయారమ్మకు మతిపోయింది. ఇక ఆ రేడియోని తాయారమ్మ ఏం చేసిందో! ఏమో....మరి!!....